# కృతజ్ఞతార్పణ 2026

ప్రియమైన సహోదర మరియు సహోదరీలారా,

అక్టోబర్ 4, ఆదివారము నాడు మన సంఘ కృతజ్ఞతా దినోత్స వాన్ని జరుపుకోవడానికి సిద్ధపడుతుండగా, ఈ సంవత్సరమంతా మనల్ని నడిపించిన స్ఫూర్తిదాయకమైన దేవుని వాక్యాన్ని పట్టు కొని ఈ పండుగలోకి ప్రవేశిద్దాము: **"భయపడకుము, నమ్మిక మాత్రముంచుము"** (మార్కు 5:36).

యాయీరు భయమునకు, విశ్వాసమునకు నడుమ నిలబడి ఈ మాటలను విన్నాడు.అతడు దేనికి అత్యంత భయపడ్డాడో అది నిజమైనట్లు కనిపించింది, అయినప్పటికీ యేసు ఆయనపై నమ్మకం ఉంచమని కోరాడు. అతడి పరిస్థితులు భయపడటా నికి కారణమైనాయి; కానీ కాని యేసు అతన్ని విశ్వాసంలో నిలిచి యుండమని పిలిచాడు.

బహుశా కృతజ్ఞత కూడా అక్కడే మొదలవుతుంది: నమ్మకముతో.

మన జీవితములో ఆశీర్వాదాలు స్పష్టంగా కనిపించినప్పుడు కృతజ్ఞత చూపడం సులభం. అయితే కృతజ్ఞత అనేది కేవలం మనకు అనుకూలంగా జరిగిన విషయాలను లెక్కించడం కంటే ఎంతో లోతైనది. మన పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, దేవుడు మనకు సమీపముగా ఉన్నాడనే అనుభూతితో అది ప్రారంభమవుతుంది. యేసు క్రీస్తు నందు, మనం ఎన్నటికీ సంపాదించుకోలేనిది లేదా సమకూర్చుకోలేనిది ఆయన మనకు అనుగ్రహించాడు. మన యొక్క ఏ త్యాగము చేయలేనిది క్రీస్తు ఇప్పటికే సిలువపై పూర్తి చేశాడు. మనం దేవునికి ఏదీ అర్పించక ముందే ఆయన మనల్ని ప్రేమించాడు.

అది మనం ఇచ్చే విధానం పట్ల మన ఆలోచనను మారుస్తుంది.

దేవుని అనుగ్రహాన్ని పొందుకోనుటకు మనం ఇవ్వము. మన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి మనము ఇవ్వము. అలాగే దేవు నికి ప్రతిఫలంగా మన నుండి ఏదీ అవసరం లేదు. బదులుగా, ఆయన నుండి మనం ఏమి పొందామో ఆలోచించినప్పుడు, కృత జ్ఞత సహజంగానే తనను తాను వ్యక్తీకరించుకునే మార్గాన్ని వెతు క్కుంటుంది. ఇది త్యాగం యొక్క హృదయ స్పందన.

క్యాటకిజం త్యాగమును, దేవునిని అరాధించడానికి, ఆయనకు కృతజ్ఞతలు చెల్లించడానికి, మరియు మనలను ఆయనకు సమర్పించుకోవడానికి ఒక మార్గముగా వివరిస్తుంది (సియన్ ఎసి 13.2). ఎలనగా దేవుడు మనకు అప్పగించిన వాటిని గుర్తించి, కృతజ్ఞతతో మనలోని కొంత భాగాన్ని ఆయనకు సమర్పించడం అని దీని అర్థం. మన ఆర్థిక సమర్పణ ఆ త్యాగానికి ఒక వ్యక్తీకరణ.

లేఖనము ప్రకారము ఇవ్వడం అనేది దేవునిపై నమ్మకంతో చాలా కాలంగా ముడిపడి ఉంది. ప్రథమ ఫలాలు దేవునికి తెచ్చింది ఆయనకు అవసరమని కాదు, తమ ఆశీర్వాదాలు ఎక్కడి నుండి వచ్చాయో దేవుని ప్రజలు గుర్తించారు కాబట్టి (నిర్గమకాండము 23:19). యేసు కూడా ఇవ్వడము గురించి మాట్లాడాడు, ఇచ్చే వ్యక్తి హృదయం పై దృష్టి సారిస్తూ ఇచ్చుట గురించి మాట్లాడెను.

రెండు కాసులు తెచ్చిన విధవరాలిలో దీనిని మనము చూస్తాము (లూకా 21:1-4). ఆమె సమర్పణ సులభంగా గుర్తించబడక పోవచ్చు. కాని యేసు ఆమెను చూచాడు. ఆమె ఏమి ఇచ్చిందో మాత్రమే కాదు, ఏ హృదయముతో ఇచ్చిందో కూడా ఆయన చూశాడు.

మన అర్పణ దేవునికి మనము కృజ్ఞతను తెలియజేసే ఒక మార్గము. ఒక విశ్వాసి "తన హృదయాన్ని దేవునికి అంకితం చేయడం ద్వారా విస్తృతమైన అర్థంలో త్యాగాన్ని" కూడా తీసు కురావచ్చని కేటకిటం మనకు గుర్తు చేస్తుంది (సియన్ఎసి 13.2.3). ఈ విధంగా, మన కృతజ్ఞత మన గురించి – మన సమయాన్ని, మన సామర్థ్యాలను, మన శ్రద్ధను, మన సంరక్షణను ఎలా కేటాయించుకుంటామో కూడా రూపుదిద్దగ లదు. అది ఒక పోరాడుతున్న వ్యక్తికి ప్రోత్సాహం కావచ్చు. ఒంట రిగా ఉన్న వారికి భోజనం కావచ్చు, మన కుటుంబములో ఓపిక కావచ్చు, కష్టంగా ఉన్న క్షమాపణ కావచ్చు లేదా మరొకరికి అవ సరమైనప్పుడు అందుబాటులో ఉండాలనే మనకున్న సుముఖత కావచ్చు.

న్యూ అపొస్తలిక్ చర్చ్
ఇండియా

# కృతజ్ఞతార్పణ 2026

వీటిలో ఏదీ అసాధారణమైనదిగా అనిపించకపోవచ్చు. రెండు కాసులు కూడా అంతే.

దేవుడు మనకిచ్చిన వాటన్నింటికీ మన స్వంత స్పందనను పరి శీలించుకోవడానికి కృతజ్ఞతా దినోత్సవం మనలో ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తుంది. కృతజ్ఞతతో నేను ఆయన వద్దకు ఏమి తీసుకు రాగలను? నేను జీవించే, ఇచ్చే మరియు సేవ చేసే విధానంలో ఆ కృతజ్ఞత ఎలా రూపుదిద్దుకుంటుంది?

మనం ఈ విధంగా జీవించడాన్ని చూసినప్పుడు మన పిల్లలు ఒక అందమైన విషయాన్ని నేర్చుకుంటారు.కృతజ్ఞత అనేది మనం చెప్పే మాట కంటే ఎక్కువ అని, దేవునిపై నమ్మకం అనేది మనం ప్రకటించే దానికంటే ఎక్కువ అని వారు నేర్చుకుంటారు. దేవుడు మనకిచ్చిన ఈ బహుమతులు కేవలం మన కోసమే కాదని వారు చూస్తారు.  విశ్వాసం మన సమయాన్ని ఉపయోగించే విధానాన్ని, మనం ప్రజలతో ప్రవర్తించే విధానాన్ని, మనం సేవ చేసే పంచు కునే మరియు జీవించే విధానిన్ని ఎలా రూపుదిద్దగలదో వారు చూస్తారు.

ఇది మన సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యం: ప్రతి ఒక్కరూ దేవుని ప్రేమను, ఆయనకు మరియు ఇతర వ్యక్తులకు సేవ చేయడంలో ఉన్న ఆనందాన్ని అనుభవించే వెచ్చని సహవాసాన్ని పెంపొందించడం.

కాబట్టి అక్టోబర్ 4 దగ్గర పడుతుండగా, దేవుడు మనకు ఇచ్చిన వాటన్నింటినీ కృతజ్ఞతతో గుర్తిద్దాము. ఆయనపై నమ్మకం ఉంచుతూ, ఆ కృతజ్ఞత – మన స్వంత మార్గంలో – మనం సమర్పించుకునే విధానములో వ్యక్తమవుతుంది గాక.

మన ప్రాంతములోని అపొస్తలులు మరియు బిషప్‌లతో కలసి, మీకు మరియు మీరు ప్రేమించే వారికి ఆశీర్వాదకరమైన మరియు కృతజ్ఞతతో కూడిన కృతజ్ఞతా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

స్నేహపూర్వకముగా,



ఆర్నాడ్ మార్టిగ్

**Thanksgiving**
4 October 2026
Telugu